www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 10, సెప్టెంబర్ 2025 | పేజీలు 4



# బుద్ధారం గురుకుల పాఠశాల ఎదుట బీఆర్ఎస్ ధర్నా

## పాఠశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

- వారంలో పాఠశాలలో కనీస వసతులు కల్పించకుంటే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

**వనపర్తి జిల్లా బుద్ధారం గురుకుల పాఠశాల ఎదుట బిఆర్ఎస్** నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినిలకు ఎలుకలు కొరికి అస్వస్థతకు గురయ్యారన్న సమాచారంతో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నేతృత్వంలో పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ ఆరోగ్యంను నిలదీశారు. ఆ తర్వాత పాఠశాలలో టాయిలెట్లు సరిగా లేవని, పిల్లలు నిద్రించే రూములకు దగ్గరలో బాత్రూంలు ఉండడం వల్ల దుర్వాసన వస్తోందని, వాటర్ లీకేజీల వల్ల గోడలు తడిసి పాచి పట్టిందని వారు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలపై ప్రిన్సిపల్ స్పందించకపోవడంతో వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను మిగతా 2లో..





# ప్రభుత్వ భూమి ఆక్రమణ

- పేదల భూములకు రక్షణ కరవు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

2

# రాజీమార్గమే రాచమార్గం!

## లోక్ అధాలత్ ద్వారా సత్వర పరిష్కారం

- ఈనెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్
- కక్షిదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి రాజీకి కోర్టు పోలీసులు యత్నించాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

**రాజీ మార్గమే.. రాజమార్గమని** జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని కక్షిదారులు కక్షలు, కార్పన్యాలకు వెళ్లకుండా కేసులను రాజీ చేయించుకోవాలని కోరారు. చిన్నచిన్న తగాదాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులు వృధా చేసుకోవడం కంటే రాజీ పడడం మేలన్నారు. పోలీసులు కక్షిదారులకు అందుబాటులో ఉండి రాజీ పడదగిన కేసులలో కౌన్సిలింగ్ ఇచ్చి రాజీ కుదుర్చాలని కోరారు. మరీ ప్రధానంగా క్రిమినల్ కాంపౌండబుల్, మిగతా 2లో..



# రాజీ మార్గమే.. రాచమార్గం!

(మొదటి పేజీ తరువాయి)

సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబ పరమైన నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల వంటి వాటిని రాజీ పడేలా కోర్టు కానిస్టేబుల్లు చొరవ చూపాలని సూచించారు.



# బుద్ధారం గురుకుల పాఠశాల ఎదుట బిఆర్ఎస్ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

వారం రోజుల్లో పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్లిన తమను గేటు బయట ఉంచి అధికార పార్టీ నాయకులను లోపలికి పిలవడం ప్రిన్సిపల్ కు తగదన్నారు. పేద విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 1000 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తే ప్రభుత్వం నిధులు మంజూరు చేయక కనీస వసతులు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోపాల్పేట మండల అధ్యక్షులు బాలరాజు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు హేమంత్, సూర్యవంశం గిరి, ఇమ్రాన్, చంద్రశేఖర్, మతిన్, చిట్యాల రాము, జోహెబ్, శ్రీను, నాగరాజు, కాశీనాథ్, జహంగీర్, లాలు, వెంకటేష్, మహేందర్, శివ, బిళ్ళ కంటి రాజు, వెంకటయ్య, హర్యా నాయక్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ భూమి ఆక్రమణ

- పేదల భూములకు రక్షణ కరవు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 9:

పేదల భూముల పై పెద్దల కన్ను పడింది. విలువైన ప్రభుత్వ భూమి యథేచ్ఛగా ఆక్రమణకు గురైంది. మండల కేంద్రంలో దశాబ్దాల క్రితం నిరుపేదలకు నివాస స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం గత ప్రభుత్వాలు స్థలం కేటాయించింది. ఆ స్థలం ఆక్రమణకు గురికావడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 50/1 లో 6.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కోసం ఇచ్చింది. దాంతో పాటు సర్వే నెంబర్ 50/2 లో 2.30 ఎకరాల భూమిని 50 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఆ స్థలంలోని కొంత భాగంలో పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు. ఆ భూమిలో కొంత భాగాన్ని ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని, ఏకంగా ప్రహరీ గోడ నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాడు. భూమి చదును చేసి మరీ, సాగు చేయడానికి యత్నించగా డబుల్ బెడ్ రూం కాలనీ వాసులు అడ్డుకున్నారు. ఇలా గతంలో కూడా జరిగినప్పుడు రెవిన్యూ అధికారులు సరిహద్దులు చూపెట్టి చేతులు దులుపుకున్నారు. సదరు వ్యక్తి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ ఇటీవల ఆ భూమిలో సాగు పనులు చేపట్టగా కాలనీ వాసులు అడ్డుకున్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వ భూమి పరిరక్షణకు పోరాటం చేస్తున్నా, అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి, నిరుపేదల ఇండ్ల కోసం ప్రభుత్వ కేటాయించిన భూమికి వెంటనే సరిహద్దులు ఏర్పాటు చేసి, రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# టీజీఎస్ఆర్టీసీ యాత్ర దానంకి శ్రీకారం

- ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలకు యాత్రలకు అవకాశం
- శుభదినాల్లో విరాళాలు అందించి ఇతరులకు ఆనందం పంచాలి
- ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి యాత్రలకు బస్సు సదుపాయాన్ని అందిస్తున్న టీజీఎస్ఆర్టీసీ



హైదరాబాద్, సెప్టెంబర్ 9-(నేటి ఫోకస్‌న్యూస్):

సామాజిక బాధ్యతలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ వినూత్నమైన 'యాత్ర దానం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన యాత్ర దాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని అభినందించారు. సామాజిక సేవకు కొత్త రూపాన్ని అందిం చేలా రూపొందించిన యాత్రదానం అనేక మందికి వరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని అను కునే కానీ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది ఎంతో ఉపకరించే అవకాశం అని చెప్పారు. అలాగే, కార్పొ రేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధిలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ యాత్రా నిధికి విరాళాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తులు కూడా తమ పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటాలని మంత్రి కోరారు. కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయ డంలో ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడు తూ, ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యతను నెరవేర్చేందుకు ఈ యాత్రదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలోనే తొలిసారిగా అమలు చేయనున్న ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మంగళ వారం నుంచే ప్రా రంభమవుతుందని ఆయన వెల్లడించారు. ఇది కేవలం సామాజిక సేవకు మాత్రమే పరిమితం కాకుండా, సాంస్కృతిక విలువలను పరిరక్షించడం, సమాజానికి మానవత్వపు బహుమతిని అందించడమే లక్ష్యమని చెప్పారు. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతిని అందించ వచ్చని అన్నారు. ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక అవగాహనను పెంచే ఈ కార్యక్రమానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీవోలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవా లని కోరారు. యా త్రదానం కార్యక్రమ ముఖ్య లక్ష్యం ఏమిటంటే వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహారయాత్రలకు తీసుకెళ్లడం. శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందిస్తే, టీజీఎస్ఆర్టీసీ వారి యాత్రకు బస్సు సదుపాయాన్ని కల్పిస్తుంది. దీనికోసం ప్రత్యేకంగా యాత్రాదాన నిధిని ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్లు, ఎన్జీ వోలు స్పాన్సర్‌గా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చు. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా సంతోషకరమైన రోజుల్లో ఇతరులకు కూడా ఆనందాన్ని పంచవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకునే అవకాశం ఉందని టీజీఎస్ఆర్టీసీ తెలియజేసింది.

# ఇజ్రాయెల్ మంత్రులకు వ్యతిరేకంగా నిరసన

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 09




కేంద్రంలో ఇజ్రాయెల్ మంత్రులకు వ్యతిరేకంగా నిరసన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అధ్యక్షతనగ నిరసనగా ఇజ్రాయెల్ మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ దిష్టి బొమ్మను తగలబెట్టడం జరిగింది. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలన్న లు మాట్లాడుతూ
ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారతదేశాన్ని సందర్శిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజాలో మారణహోమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించింది. ఈ సందర్శనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము సెప్టెంబర్ 10, 2025న ఈ సందర్శనకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని అన్ని శాంతి న్యాయాన్ని ప్రేమించే శక్తులకు పిలుపునిస్తున్నాము అన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

గాజాలో తక్షణ %ఽ% శాశ్వత కాల్పుల విరమణ.
గాజాలో మారణహోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఇతర ఇజ్రాయెల్ నాయకులపై విచారణ.
భారత ప్రభుత్వం. మారణహోమం కోసం ఇజ్రాయెల్ ప్రభుత్వంతో అన్ని సంబంధాలను తెంచుకుంది.
ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న డివిజన్ నాయకులు నక్క యాకన్న ఎస్కే సాజన్ యుగంధర్ రాములు వర్రె వెంకన్న పీడీఎస్యు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు దొనికె రాములు ఉపేంద్ర నాగమ్మ నాగేలి శీను పల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 'కాళోజి జయంతి వేడుకలు'

మహబూబాబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 09



స్థానిక జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగు అధ్యాపకుల ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని "తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.
అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ%ౌ% తెలుగు మాట్లాడుటకు సంకోచ పడెదవు. సంగతేమిటి రా? అన్య భాషలు నేర్చి ఆంధ్ర రాదంచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా%ౌ%అని తెలుగు భాష పై మమకారం చాటారన్నారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలించేదిగా ఉండాలని, కవిత్వం సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన అన్నారు. తను ప్రజల బాధలను, కష్టాలను, కన్నీళ్లను "నా గొడవ" ద్వారా ఇంటి భాషలో చెప్పారని అన్నారు. తెల్లని కాగితంపై నల్లని అక్షర సేద్యం చేస్తూ పరాయి భాష మోజులో కొట్టుకుపోకుండా తెలుగు భాష గొప్పతనం తెలియచెప్పి, నాటి నిజాం నిరంకుశ పాలనపై గన్నులు కూడా చేయలేని పనిని పెన్నుతో చేశాడు. సిరా చుక్కలతో నిప్పుల లాంటి రచనలు చేస్తూ యువతను చైతన్యపరిచి తెలంగాణ ఉద్యమ సాధనలో అందరూ భాగస్వాములయ్యేలా చేశారని ఆయన అన్నారు. నిరంతరం సమాజంలోని పేదల కష్టాలను తన గొడవగా భావించి అక్షర సేద్యం చేసిన కవిహాలికుడు కాళోజీ అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ వై. రాధ తెలుగు అధ్యాపకులు ఎం.బాలాజీ, ఎస్. కీర్తన రెడ్డి, అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.



# హయ్యర్ పెన్షన్ ఆర్టీసీ ఉద్యోగులకు అందించాలి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 09

హయ్యర్ పెన్షన్ ను విశ్రాంత ఉద్యోగుల అందించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పంజాల వెంకన్న అన్నారు.
ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట జి ఆర్ చంద్రయ్య అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
ఏళ్ల తరబడి ఆర్టీసీ సంస్థకు నిజాయితీగా సేవలు అందించామని, ఈపీఎఫ్ ఆధారంగా వచ్చే పెన్షన్ సరిపోక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అందించాల్సి ఉన్న ఆర్టీసీ అధికారులు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. 2017 నుంచి రావాల్సిన ఆర్ పి ఎస్ ఏరియర్స్, లీవ్ ఇన్ కేస్ మెంట్ ఏరియర్స్, పే స్కేల్ డిఫరెంట్ ఏరియర్స్ వెంటనే అందించి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత చికిత్సలు అందించాలని కోరారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యనందించాలి



**-విద్యార్థుల్లో సృజనాత్మకత, నైతిక విలువలు నేర్పించాలి**

**-సమస్యలు ఉంటే ఫిర్యాదు బాక్సుల్లో వేయాలి**

**-మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



విద్యార్థుల పట్ల ఆప్యాయత, అనురాగాలతో వ్యవహరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యనందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.
మంగళవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యార్థులతో ముచ్చటించారు. చిన్న చిన్న సమస్యలు మాత్రమే ఉన్నాయని వాటిని పరిష్కరించడంతో పాటు విహారయాత్రలకు తీసుకువెళ్ళడం, తరచుగా క్రీడలు ఆడించడం వంటివి చేయాలని విద్యార్థులు కోరారు. స్పందించిన కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసా కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులో వేయాలని సూచించారు.
అనంతరం గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ప్రేమ అభిమానం చూపించాలని ఆదేశించారు. క్రీడల్లో రాణించే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రావడానికి సహకరించాలన్నారు.
అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# మహోన్నతుడు కాళోజి జయంతి వేడుకలు

### తహసీల్దార్ శ్రీనివాస్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 09



ప్రజా కవి కాళోజీ నా రా య ం ణ రా వు మహోన్నత వ్యక్తి అని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని.. తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా గొంతెత్తిన వ్యక్తి అని, జీవితాన్ని ప్రజల కోసం దారపోసిన మహోన్నతుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటారని అన్నారు. స్థానిక పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కాళోజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిటి నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

- కలెక్టర్ సర్క్యూలర్ ప్రకారం
- పెండింగ్ జీతాలు చెల్లించాలి
- ప్రజాభవన్ లో వందలాదిమంది వర్కర్ల ఆదోళ
- డైలివేజ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ



హైదరాబాద్ ప్రజా భవన్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 9

గిరిజన సంక్షేమ శాఖల ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ జెఎసి డిమాండ్ చేసింది .ఈలోగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం డైలీవెజ్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లిస్తూ ట్రెజరీలకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది వర్కర్లు ప్రజాభవన్లో ఉదయం నుండి ఆందోళనకు దిగారు దీనిపై స్పందించిన అధికారులు సమస్యను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ జేఏసీ ప్రతినిబంధాన్ని మంత్రి ఆహ్వానించారు ప్రజా భవన్ రాష్ట్ర ప్రభుత్వ ఇంచార్జి మాజీ మంత్రి చెన్నారెడ్డి సమస్యలను ప్రజాభవన ఆందోళన వద్ద నుండి మంత్రికి తెలియజేశారు కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ విషయంలో ప్రభుత్వం వైపు నుంచి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా పవన్ ని విడిచి వెళ్ళేది లేదని కార్మికులు కరాకండిగా చెప్పారు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి జెడి మరియు డిడి అడ్మిన్ ప్రజాభవన కొచ్చి కార్మికులతో చర్చలు జరిపినప్పటికీ కార్మికుల సంతృప్తి చెందలేదు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కదిలేది లేదనిస్పష్టం చేశారు. ముఖ్యమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు బి మధు మాడే పాపారావు మాట్లాడారు . సమస్యలపై ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు మాటలు చెప్పడం తప్ప ఆచరణలో ఒక సమస్య కూడా పరిష్కారం చేయలేదని తెలిపారు సంవత్సరాలు తరబడి ఫైగా అక్కడుంది ఎక్కడుంది అంటూ కాలం వెలదీస్తున్న తప్ప పరిష్కారం దిశగా చర్యలు తీసుకోకపోవడం మూలాన్ని సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిగిన కార్మికుల నోటి కాడ భువన లాగేసుకుంటుందని విమర్శించారు డైలీవెజ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని లేదంటే అందరికీ టైం స్కేల్ వర్తింపచేయాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ట్రెజరీలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమంది డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేస్తున్నారని మరి కొంతమందికి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వస్తున్న వేతనాలను తగ్గిస్తూ జీవో 64 అమలు చేస్తున్నారని ఈ ద్వంద విధానాల వల్ల డైలీవేజ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు బి మధు ,మాడే పాపారావు పేర్కొన్నారు. జీవో 64 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతోటి ప్రభుత్వం తీసుకొచ్చి వేతనాలు తగ్గింపుకు అనేక రకాల కుట్రలు చేస్తుందని విమర్శించారు .వేతనాలు తగ్గిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది .గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షతను విడనాడాలని నాయకులు సూచించారు. 12 నెలలకు పూర్తి వేతనాన్ని చెల్లించాలని నేతలు డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వర్కర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని



ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు డైలీ వేజ్ వర్కర్ పోస్టు ఇవ్వాలని 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంత్యక్రియలు ఖర్చు 50000 అమలు చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు .వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పోరాటాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్ని జిల్లాల్లో జేఏసీలను ఏర్పాటు చేసి డైలీ వేజ్వర్కర్ల.వేతనాల తగ్గింపును అడ్డుకోవాలని పర్మినెంట్ సాధించుకోవాలని ఉద్యోగ భద్రత సా ది. ం చ ు క ు నే ం ద ు క ు పోరాటాలనుకోనసాగిస్తామన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మచారి అధ్యక్షుత వహించగా జెఎసి నాయకులు బి. నాగేశ్వరరావు టేకెం ప్రభాకర్ సురేందర్, హీరాలాల్,అనంత రాములు, మంగీలాల్, నరసింహ ,రవి కౌసల్య, రాములు ,శ్యామ్ రామ్, సంగ్య నాయక్ ,కౌసల్య,మంగమ్మ భరత్ ,గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా ఫోటో ఎక్స్పో గోడ పత్రిక ఆవిష్కరణ

సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ సెప్టెంబర్. 9

ఈ నెలలో నిర్వహించబోయే ఫోటో ఎక్స్పో ఆవిష్కరణ ను 19, 20, 21 టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు పై గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ మండల అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో.. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి పుట్టి బాలరాజు, కుటుంబ భరోసా జిల్లా ఇన్చార్జ్ సాయి పట్టణ కోశాధికారి మురళి, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అప్ప ప్రభాకర్, గోపాల్, సురేష్, యాదగిరి, లక్ష్మణ్, రవికాంత్, మరియు కొండాపూర్ మండలం ఆధ్వర్యంలో అధ్యక్షులు కర్ణం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గోడ పత్రికను



ఆవిష్కరించడం జరిగింది అలాగే జిల్లాలోని నాలుగు డివిజన్లో పట్టణాలు మండలాలలో ఘనంగా గోడ పత్రిక ఆవిష్కరణను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ తెలియజేయడం జరిగింది. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున ఫోటోగ్రాఫర్ల పండుగ కు విచ్చేసి మన వృత్తిలో వచ్చే కొత్త కొత్త మార్పు చేర్పులను, ఎక్స్పోకు వచ్చి, తిలకించి, తమ యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగింది..



# బిషప్ డ్యానల్ రాజ్ దంపతులకు సన్మానం

సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ సెప్టెంబర్ 9

గత ఎనిమిది సంవత్సరాలుగా న్యూ మెథడిస్ట్ చర్చిలో సేవలు అందిస్తున్న సందర్భంగా ఆ చర్చి సంఘస్తులు బిషప్ డ్యానల్ రాజ్ దంపతులకు ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా డ్యానల్ రాజ్ సంఘస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు యొక్క ప్రేమను ఆయన ఎంతో పవిత్రమైన మనసుతో ఉన్నాడో, ఆయన బిడ్డలాం అయినా మనం కూడా అంతే పవిత్రమైన మనసుతో కలిగి ఉండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చర్చి ముఖ్య పెద్దలు సంజీవరావు, శాంత కుమార్, కృష్ణయ్య రత్నాకర్ ఏసేపు మరియు సంఘస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం బిజెపి లక్ష్యం

## కేంద్రం భరించే భారీ ఎరువుల సబ్సిడీ

## కొవ్వూరి సంగమేశ్వర్ మెదక్ పార్లమెంట్ కన్వీనర్

సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ సెప్టెంబర్. 9



సంగమేశ్వర్ మాట్లాడుతూ రైతు భారం తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఎరువులపై కోట్లాది రూపాయల నబ్సిడీ భరిస్తోంది. సాధారణ రైతు మార్కెట్ ధరలు చెల్లిస్తే సాగు అసాధ్యమయ్యే పరిస్థితి. కానీ బీజేపీ ప్రభుత్వం వల్ల రైతు తక్కువ ధరకు ఎ ం ు వ ు ల ు అందుకుంటున్నా రు. యూరియా 45 కేజీలు బస్తా. అసలు ధర రూ.2503. రైతు చెల్లించేది రూ.267. మాత్రమే, కేంద్రం నబ్సిడీ: 2236 రైతు చెల్లించేది రూ.1311 మాత్రమే. కేంద్రం రూపాయలు. డిఏపీ 50 కేజీలు, అసలు ధర రూ.3771. నబ్సిడీ 2422 రూపాయలు. ఒక ఎకరానికి ఒక వంట వేసేందుకు 2 యూరియా, 2 డిఏపి బస్తాలు అవసరం. అంటే ఒక్క వంటకు కేంద్రం నబ్సిడీ రూ.9316. రూపాయలు. ఏడాదికి రెండు వంటలకు కలిసి 18,632, రూపాయలు నబ్సిడీ రైతు లాభం పొందుతారు. అదనంగా ప్రతి రైతుకు కిసాన్ నమ్మాన్ నిధి కింద సంవత్సరానికి రూ.6 వేలు జమ అవుతోంది. అందువల్ల ఒక ఎకరానికి సంవత్సరానికి రైతుకు లభించే కేంద్ర సహాయం మొత్తం 24,632 రూపాయలు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం, దేశ సంక్షేమమే బిజెపి సంకల్పం. "భారత్ మాతా కీ జై